క్లుప్తంగా

కోకో పంటల పరిశీలన


కోకో పంటను పరిశీలిస్తున్న ఉద్యాన అధికారులు

జంగారెడ్డిగూడెం: మండలంలోని ఉద్యానశాఖ అధికారులు పర్యటించారు. నిమ్మలగూడెం, దేవులపల్లి, చక్రదేవరపల్లి, గుర్వాయిగూడెం గ్రామాల్లో కోకో పంటలను పరిశీలించారు. కార్యక్రమంలో సీటీఆర్ఐ రిటైర్డ్ డైరెక్టర్ పి.చౌడప్ప, జిల్లా ఉద్యాన అధికారి షాజా నాయక్, ఏడీహెచ్ సంతోష్ తదితరులు పాల్గొని రైతులతో మాట్లాడారు. కోకో పంట సాగుపై రైతులకు పలు సూచనలు చేశారు.

మాజీ ఎమ్మెల్యే బాలరాజు పరామర్శ


వైఎస్సార్ సీపీ నాయకుడు వెంకటేష్‌ను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే బాలరాజు

బుట్టాయగూడెం: మండలంలోని కోటరామచంద్రాపురం గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు గొల్లపల్లి వెంకటేష్ ఇటీవల గుండెకు సంబంధించిన శస్త్రచికిత్సను చేయించుకున్నారు. సమాచారం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు గురువారం వెంకటేషను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాలరాజు మాట్లాడుతూ అధైర్యపడొద్దని సక్రమంగా మందులు వాడాలని సూచించారు. పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో కొయ్యా మరియమ్మ, కె.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డుకు శంకుస్థాపన


సీసీ రోడ్డుకు శంకు స్థాపన చేస్తున్న నేతలు

కొయ్యలగూడెం: బ్రహ్మల కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణానికి గురువారం శంకు స్థాపన చేశారు. మండల పరిషత్ నిధులు రూ.2.5లక్షలతో నిర్మాణం చేపడుతున్నట్లు ఎంపీపీ గంజిమాల రామారావు తెలిపారు. ఎంపీటీసీ ఘంటసాల శ్రీనమ్మ సూచన మేరకు రోడ్డు నిర్మాణం చేశామన్నారు. వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మంతెన సోమరాజు, మండల బీసీ సెల్ అధ్యక్షుడు మారిశెట్టి శ్రీను, సెక్రెటరీ చిటికెన నాగార్జున మండలం ట్రేడ్ కార్మిక సంఘం అధ్యక్షుడు చవల నాగేశ్వరావు, ఎంపీటీసీ సభ్యులు షేక్ బాజీ, వార్డ్ నెంబర్ పూలపల్లి రవికుమార్ పాల్గొన్నారు.

నృసింహునికి పంచామృత అభిషేకాలు


హోమం నిర్వహిస్తున్న వేద పండితులు

ద్వారకాతిరుమల: శ్రీవారి ఆలయానికి దత్తత దేవాలయమైన ఐఎస్ జగన్నాథపురంలో సుందరగిరిపై కొలువైన శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో గురువారం విశేష పూజలు నిర్వహించారు. స్వామి వారి జన్మనక్షత్రమైన స్వాతీని పురస్కరించుకుని ముందుగా ఆలయంలో అర్చకులు, పండితులు విఘ్నేశ్వర పూజ, పుణ్యహవాచనం, మండపారాధనను నిర్వహించారు. ఆ తరువాత వేద మంత్రోచ్ఛరణల నడుమ సుదర్శన నారసింహ ధన్వంతరీ గరుడ ఆంజనేయ అనంత సుబ్రహ్మణ్య మూలమంత్ర హోమాలను నిర్వహించారు.

ఎయిడ్స్‌పై విస్తృత ప్రచారం

కొయ్యలగూడెం: ఎయిడ్స్ వ్యాధిపై విస్తృత ప్రచారం చేయవలసిన బాధ్యత వైద్య ఆరోగ్య శాఖతో పాటు అవగాహన కలిగిన ఎన్జీవోలపై ఉందని ఎంపీహెచ్‌వో ఎల్.సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. గురువారం సీతంపేట సచివాలయం వద్ద ఏలూరు, జాతీయ ఎయిడ్స్ నివారణ సంస్థ ఆధ్వర్యంలో 58 మంది మహిళలకు సిఫిలిస్, హెచ్ఐవీ, హిమోగ్లోబిన్, డయాబెటీస్ పరీక్షలు చేశారు. కేఆర్ సురేష్‌బాబు, కౌన్సిలర్ బి.హనుమంతు, టెక్నిషన్ సిఫిలిస్, హెచ్ఐవీ గురించి అవగాహన కల్పించారు.

175 మందికి వైద్య పరీక్షలు

చింతలపూడి: వ్యాధులను సకాలంలో గుర్తించి చికిత్స అందిస్తే ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవచ్చని యర్రగుంటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి నరేష్ అన్నారు. యర్రగుంటపల్లి పీహెచ్‌సీ పరిధిలో సీతానగరం సచివాలయం వద్ద సర్పంచ్ గాయం మల్లేశ్వరి ఆధ్వర్యంలో స్వస్థ్ నారీ స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ నరేష్ , దంత వైద్యులు మాతంగి సాల్మన్ రాజు 175 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఆరోగ్య విస్తరణ అధికారి పి.శ్రీనివాస్, ముత్త శేఖర్, కక్కిరాల నాగేశ్వరరావు, గంగవల్లి శ్యామ్ శేఖర్, బొంకూర్ అనిల్ పాల్గొన్నారు.

కాత్యాయనీ అలంకరణలో అమ్మవార్లు


జంగారెడ్డిగూడెం: కాత్యాయనీ అలంకరణలో నూకాలమ్మ


జంగారెడ్డిగూడెం: అన్నపూర్ణాదేవి అలంకరణలో ముత్యాలమ్మ


ద్వారకాతిరుమల: అన్నపూర్ణాదేవి అలంకరణలో వాసవీమాత


కొయ్యలగూడెం: అన్నపూర్ణాదేవిగా కనకదుర్గాదేవి


కొయ్యలగూడెం: మదన గోపాలస్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన గాయత్రి పీఠం

జంగారెడ్డిగూడెం: దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 4వ రోజు అమ్మవార్లు కాత్యాయని రూపంలో పూజలందుకున్నారు. జంగారెడ్డిగూడెం గ్రామ దేవత గంగానమ్మ, నూకాలమ్మ, వాసవీ కన్యకాపరమేశ్వరి, జెడ్పీ హైస్కూల్ కనకదుర్గమ్మలు కార్యాయనిగా పూజలందుకోగా ముత్యాలమ్మ అన్నపూర్ణాదేవి అలంకరణలో దర్శనమిచ్చారు. గంగానమ్మ ఆలయంలోని ప్రధాన పూజలో దామోదర క్లాత్ స్టోర్స్, పసుమర్తి కోటేశ్వరరావు, మేడిచర్ల రవి, మేడిచర్ల సుభాష్, వనపర్తి అప్పల శ్రీనివాస్ దంపతులు పూజలు నిర్వహించారు. ప్రసాద వితరణ కానూరి శ్రీనివాస్, కొంకిమళ్ల శేఖర్ గుప్త దంపతులు నిర్వహించారు. చీరను ఎల్ఐసీ కేవీడీఎస్ఆర్ ప్రసాద్ అందజేశారు. నూకాలమ్మ ఆలయంలో ప్రధానార్చకులు కాళ్లకూరి శంకర్ మహేష్ శర్మ ఆధ్వర్యంలో పసుపు కొమ్ములతో లలితా సహస్రనామార్చన, విశేష హారతులు సమర్పించారు. అమ్మవారి వస్త్రాలంకరణ, పుష్పాలంకరణ, ప్రసాద వితరణకు భోగవల్లి రత్నాజీరావు, బంగారు లక్ష్మి, వగ్వాల పుల్లారావు, పసుమర్తి సాయి, బంగారు శ్రీనివాసరావు, వెంకటలక్ష్మి దంపతులు సహకరించినట్లు రాజాన పండు తెలిపారు. అమ్మవారి వెండి చీర తయారీకి నడిపల్లి సత్యనారాయణ పద్మావతి దంపతులు 8 తులాల వెండిని సమర్పించారన్నారు. ముత్యాలమ్మ దేవాలయ ప్రధానార్చకులు ఆదిత్య మిశ్ర అమ్మవారిని అన్నపూర్ణగా అలంకరించి పూజలు నిర్వహించారు. వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలోఅమ్మవారిని కాత్యాయనిగా అలంకరించి పూజలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఆలయ నిర్మాణకర్త బవిరిశెట్టి మురళీకృష్ణ, పద్మకుమారి, వందనపు వెంకట నరసయ్య, నాగమణి దంపతులు పాల్గొన్నారు. గుర్వాయిగూడెం అయ్యప్పస్వామి ఆలయంలో వేంచేసియున్న జ్ఞాన సరస్వతి అమ్మవారికి పందిరి ప్రభాకర్, గణేష్, యమునా పట్టువస్త్రాలను సమర్పించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

ఘనంగా దేవీ శరన్నవరాత్రులు

కొయ్యలగూడెం: దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా కనకదుర్గమ్మను గురువారం పలు దేవతామూర్తుల రూపాల్లో భక్తులు కొలిచారు. కొయ్యలగూడెంలోని కనకదుర్గమ్మ అన్నపూర్ణాదేవిగా, వాసవీ మాత బాలాత్రిపుర సుందరిగా, కన్నాపురం, వై.జంక్షన్‌లోని ఆలయాలలో కాత్యాయని దేవిగా అమ్మవారు భక్తులకు దర్శన భాగ్యం కల్పించింది. వడ్డీల పేట, యర్రంపేట, కన్నాపురంలోని బుట్టాయిగూడెం రోడ్డుల్లో ప్రత్యేకంగా అమ్మవారి విగ్రహాలను దేవీ శరన్నవరాత్రులలో భాగంగా ఏర్పాటు చేసి నిత్య పూజలు నిర్వహిస్తున్నారు.

అన్నపూర్ణా దేవిగా వాసవీమాత

ద్వారకాతిరుమల: మండలంలోని పలు గ్రామాల్లో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు అట్టహాసంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా గురువారం ద్వారకాతిరుమలలో రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయం వద్ద, పోలీస్‌స్టేషన్ సమీపంలో, లక్ష్మీపురం విర్డ్ ఆసుపత్రి ఎదురుగా ఉన్న వెంచర్‌లో కొలువైన దుర్గామాతలకు భక్తులు పూజలు నిర్వహించారు. ఈ క్రమంలోనే క్షేత్రంలోని ఆర్యవైశ్య కల్యాణ మండప ఆవరణలోని ఆలయంలో వేంచేసియున్న శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారు అన్నపూర్ణా దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.

అన్నపూర్ణాదేవిగా అమ్మవారు

కామవరపుకోట: దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం అఖిల గాండ్ల తెలికుల సంక్షేమ సంఘ ఆధ్వర్యంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. అమ్మవారు అన్నపూర్ణాదేవి అవతారంలో దర్శనమిచ్చారు. జగన్మాత అన్నపూర్ణాదేవి పూజ అనంతరం సంఘ ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదానానికి దాతలు బోల్లు కృష్ణమూర్తి కుమారులు వెంకట సత్యనారాయణ, రవికుమార్ ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో తెలికుల సంఘ సభ్యులు ప్రసాద్, వెంకన్న, వాసు, నారాయణ, నరేష్, సురేష్, మారం ప్రసాద్, గ్రామస్తులు పాల్గొన్నారు.


కామవరపుకోట: అన్నపూర్ణ దేవిగా అమ్మవారు

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

జంగారెడ్డిగూడెం: ఈ నెల 26వ తేదీ శుక్రవారం జంగారెడ్డిగూడెం పట్టణం మెట్ట మీద సబ్ స్టేషన్ పరిధిలో బైపాస్ రోడ్డు లైన్‌పై చెట్ల కొమ్మల తొలగింపు పనులు నిర్వహిస్తామని విద్యుత్ ఈఈ పీర్ అహ్మద్‌ఖాన్ తెలిపారు. ఈ నేపథ్యంలో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు బైపాస్ రోడ్డు, సుబ్బంపేట, ముత్యాలమ్మ నగర్, ఎన్‌టీఆర్ నగర్, గరుడ పక్షి నగర్‌లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని ఆయన తెలిపారు.

ఘనంగా స్వచ్ఛతా హీ సేవ

పోలవరం రూరల్: స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం పోలవరం మండల ప్రజా పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించారు. ఏక్ దిన్-ఏక్ గంట-ఏక్ సాత్ అనే నినాదంతో ఎంపీపీ సుంకర వెంకట రెడ్డి ఆధ్వర్యంలో శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు. స్వచ్ఛత హి సేవ కార్యక్రమం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో అక్టోబర్ 2 వరకు ఘనంగా నిర్వహించాలని ఎంపీడీవో జి.మణి కుమారి తెలిపారు. కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీనివాస్‌బాబు, డిప్యూటీ ఎంపీడీవో ఎల్.రవికుమార్, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది, మండల కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వృద్ధులకు ఆటల పోటీలు

జంగారెడ్డిగూడెం: బాపూజీ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వృద్ధుల వారోత్సవాలను నిర్వహిస్తున్నారు. గురువారం వృద్ధులకు క్యారమ్స్, చదరంగం, 200, 400 మీటర్ల నడక పోటీలు నిర్వహించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుకునూరి రామచంద్రరావు వారోత్సవాలను ప్రారంభించారు. పోటీల్లో క్యారమ్స్ డబుల్స్ విభాగంలో ప్రథమస్థానం కె.బాలకృష్ణ, కుకునూరు రామచంద్రరావు, ద్వితీయ స్థానం కేఎస్ నారాయణ, ఆంజనేయశర్మ, క్యారమ్స్ సింగిల్స్ ప్రథమ స్థానం ఎస్.మొహుద్దీన్, ఎస్.రాధాకృష్ణ, చదరంగం ప్రథమ స్థానం పీవీరెడ్డి, ద్వితీయ స్థానం కె.రామచంద్రరావు, నడక 400 మీటర్ల 70 సంవత్సరాల లోపు పోటీలో ప్రథమ స్థానం ఎల్.రఘురామ్, ద్వితీయ స్థానం కె.రామ్‌ప్రసాద్, ద్వితీయ స్థానం ఎం.అయ్యన్న గెలుపొందినట్లు అసోసియేషన్ అధ్యక్షుడు కె.కోటేశ్వరరావు తెలిపారు.

ఏకలవ్య విగ్రహ ఆవిష్కరణ

చింతలపూడి: లక్ష్య సాధనతోనే అనుకున్న లక్ష్యాన్ని సాధించిన వ్యక్తి ఏకలవ్యుడని చాట్రాయి మండల విద్యాశాఖ అధికారి మాసగిరి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని పోతునూరు గ్రామంలో ఏకలవ్యుని విగ్రహాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏకలవ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం మాసగిరి శ్రీనివాసరావు అధ్యక్షతన బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్టీ కులానికి చెందిన ఎరుకలకు రిజర్వేషన్లలో అన్యాయం జరుగుతుందని, రిజర్వేషన్ ఫలాలు అందరికీ అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. తాడేపల్లిగూడెం మున్సిపల్ కమిషనర్ ఎం.ఏసుబాబు మాట్లాడుతూ అంబేడ్కర్ అందించిన రిజర్వేషన్ ఫలాలు అందుకుని ముందుకు సాగాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కైకలూరు ఎంపీడీవో కార్యాలయం సూపరింటెండెంట్ కాండ్రకొండ బాలశంకర్, ఏపీ గిరిజన హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగన్నాథం వాకిలయ్య, ఏపీ గిరిజన హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు కూతాడి శ్రీనివాసరావు, గిరిజన హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రెటరీ సాల అశోక్, బండి పెద్దిరాజు, బండి రాంబాబు, సాల మల్లేశ్వరరావు, పోతునూరు గ్రామ సర్పంచ్, మాజీ సర్పంచ్ పాల్గొన్నారు.


ఏకలవ్య విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న సంఘ నేతలు

వైఎస్సార్ సీపీ అభివృద్ధికి కృషి

రాష్ట్ర మాజీ హోం మంత్రి వనిత

ద్వారకాతిరుమల: వైఎస్సార్ సీపీ అభివృద్ధికి కృషి చేసి, జగనన్నను సీఎం చేసుకోవడమే లక్ష్యంగా పని చేయాలని మాజీ హోంమంత్రి, వైఎస్సార్ సీపీ గోపాలపురం నియోజకవర్గ ఇన్‌చార్జి తానేటి వనిత అన్నారు. ఇటీవల వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, వనిత సిఫార్సు మేరకు మండలంలోని రామసింగవరానికి చెందిన బిరుదుగడ్డ చల్లారావును ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా నియమించారు. దీనిని పురస్కరించుకుని చల్లారావు ఆయనకు మద్దతుగా మరికొందరు నాయకులు వనితను తాడేపల్లిగూడెంలోని ఆమె నివాసంలో గురువారం మర్యాద పూర్వకంగా కలిసి, కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె పార్టీ మండల కన్వీనర్ ప్రతాపనేని వాసుతో కలిసి చల్లారావును ఘనంగా సత్కరించి, పూల బొకేను అందజేశారు. అనంతరం వనిత మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు మరింతగా కృషి చేయాలన్నారు. కూటమి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో సీహెచ్ పోతేపల్లి సర్పంచ్ పోల్కంపల్లి అనీల్, పార్టీ రాష్ట్ర యువజన, మైనారిటీ సెల్ సంయుక్త కార్యదర్శులు పెద్దిరెడ్డి జ్యోతి శ్రీనివాస్, షేక్ మస్తాన్ బాషా, నియోజకవర్గ, మండల మహిళా అధ్యక్షులు దాకారపు బంగారమ్మ, మల్లిపూడి నాగమణి, వైఎస్సార్ సీపీ నాయకులు దాసరి రాంబాబు, బిరుదుగడ్డ సుభాకరరావు, మానుకొండ కన్నయ్య, బిరుదుగడ్డ బజారయ్య, దాసరి ఏసు రత్నం, కేజీఆర్, నల్లంటి రామారావు, పెండ్యాల విజయ్, భోగరాజు చిన్ని, కనికెల్లి ఏసు, మానుకొండ వెంకటరమణ, కొరపాటి సతీష్, రమణ, ఇస్రాయెల్, బాలకృష్ణ, ధర్మరాజు, జానీ తదితరులు పాల్గొన్నారు.


వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి చల్లారావును సత్కరిస్తున్న మాజీ హోంమంత్రి వనిత

నకిలీ గడ్డి మందుతో నష్టం


కలుపును చూపుతున్న రైతు చెన్నకేశవరావు


కలుపును నివారించేందుకు షాపు యజమాని ఇచ్చిన మందులు

కుక్కునూరు: వరి పంటలో కలుపు నివారణకు వాడిన మందు పనిచేయకపోవడంతో రైతు నష్టపోయిన సంఘటన మండలంలోని తొండిపాకలో చోటుచేసుకుంది. రైతు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కొత్తూరు చెన్నకేశవరావు మూడెకరాల్లో వరి సాగు చేస్తున్నారు. వరిలో కలుపు నివారణకు బూర్గంపాడులోని ఫెర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ దుకాణంలో కలుపు మందు కొనుగోలు చేశాయి.ఇ అయితే మందు పిచికారీ చేసినా కలుపు నివారణ కాకపోవడంతో షాపు యజమాని వద్దకు వెళ్లి ప్రశ్నించాడు. దీంతో యజమాని మరో మందు తెప్పించి ఇస్తానని నమ్మబలికాడు. అయితే మందు తెప్పించి ఇవ్వకపోవడంతో కలుపు ఏపుగా పెరిగి తన మూడెకరాల్లో పంట ఎదగలేదని చెన్నకేశవరావు ఆవేదన వ్యక్తం చేశాడు. దీనిపై షాపు యజమానిని ప్రశ్నించగా దురుసుగా సమాధానమిచ్చారని వాపోయాడు. తాను ఆరుగాలం శ్రమించిన పంట నష్టపోయాయని, షాపు యజమానిపై పోలీసులకు ఫిర్యాదు చేస్తానని చెన్నకేశవరావు అన్నాడు.

గుంతల రోడ్డుతో ప్రజల అవస్థలు వర్ణనాతీతం


అధ్వానంగా ఉన్న సూర్పవారిగూడెం రోడ్డు


పడమర రేగులకుంట సమీపంలో అధ్వానంగా ఉన్న రహదారి

బుట్టాయగూడెం: మండలంలో రామారావుపేట సెంటర్ నుంచి పందిరిమామిడిగూడెం వరకు రోడ్డు అధ్వానంగా ఉంది. ఈ రోడ్డులో ప్రయాణం చేయాలంటే నరకంగా ఉందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గుబ్బల మంగమ్మగుడికి వెళ్లేందుకు ఈ రోడ్డే ప్రధానంగా ఉంది. ఈ రోడ్డు అడుగడుగునా గుంతలతో అధ్వానంగా తయారవ్వడంతో ప్రయాణికుల అవస్థలు వర్ణనాతీతం. వేపులపాడు, బూరుగువాడ, పందిరిమామిడిగూడెం, కామవరం, నాగులగూడెం గ్రామాల నుంచి ప్రజలు పలు అవసరాల నిమిత్తం నిత్యం ఈ రోడ్డుపైనే ప్రయాణించాల్సి ఉంటుంది. అలాగే అత్యధికంగా వ్యవసాయ భూములు కూడా ఉండడంతో కూలీలు, రైతులు ఈ రహదారిపైనే ప్రయాణం చేస్తుంటారు. ప్రస్తుతం వర్షాల కారణంగా గుంతల్లో వర్షపు నీరు నిలిచిపోవడంతో వాహనదారులు ప్రయాణం చేయాలంటే మరింత కష్టంగా మారింది. రాత్రి సమయంలో ప్రయాణం చేయాలంటే మరింత ఇబ్బందికరంగా మారిందని ప్రజలు వాపోతున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలు దాటుతున్నా ఈ రోడ్ల గురించి కనీసం పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, ఆర్అండ్‌బీ అధికారులు స్పందించి రోడ్డుకు కనీస మరమ్మతులు చేయించి ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని కోరుతున్నారు. ఇదిలా ఉండగా పందిరి మామిడిగూడెం నుంచి కామవరం వరకు రోడ్డు అధ్వానంగా తయారైంది. పెద్ద పెద్ద గుంతలు ఏర్పడడంతో వర్షపునీరు చేరుకుని చెరువుల్లా కనిపిస్తున్నాయని ప్రజలు విమర్శిస్తున్నారు. ఈ రహదారి పనులు కూడా చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

రైతులకు కోడి పిల్లల పంపిణీ

పోలవరం రూరల్: కోళ్ల పెంపకంలో శాస్త్రీయ నిర్వహణ, టీకాల ప్రాముఖ్యతపై కృషి విజ్ఞాన కేంద్రం ఎక్స్‌టెన్షన్ డైరెక్టర్ బి.గోవిందరాజు పలు సూచనలు చేశారు. వెంకట్రామన్నగూడెం కృషి విజ్ఞాన కేంద్రం, డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం ఎల్ఎన్‌డీపేట ఆర్అండ్ఆర్ కాలనీలో రైతులకు కోడి పిల్లలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్, సైంటిస్ట్ డాక్టర్ కె.ఆనందరావు, సీనియర్ సైంటిస్ట్ టి.విజయలక్ష్మి, డాక్టర్ ఎ.దేవీ వరప్రసాద్‌రెడ్డిలు కోళ్లను పంపిణీ చేసి వాటి పెంపకం, జాగ్రత్తలపై తెలియజేశారు. పేదరిక నిర్మూలనకు పౌల్ట్రీ పక్షుల ప్రాముఖ్యత తెలియజేశారు. వాటిని ఏవిధంగా పెంచాలనే విషయాలను తెలియజేశారు. ఈ సందర్భంగా కోళ్ల పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఈ.రేఖ, పెదబాబు, అర్చన, ఎ.దేవీ వరప్రసాద్ రెడ్డి, ఐటీడీఎస్ సంస్థ డైరెక్టర్ జి.అనిల్‌కుమార్, ఎం.సిలోమాన్, పెద్ద ముక్కయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


కోడి పిల్లలను పంపిణీ చేస్తున్న అధికారులు

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠ

బుట్టాయగూడెం: మండలంలోని నాగులగూడెంలో గ్రామ దేవత, ముత్యాలమ్మ, పోతురాజు విగ్రహాల ప్రతిష్ఠ కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బిందెలతో నీటిని తీసుకొచ్చారు. అనంతరం పురోహితులు అనిపెద్ది విశ్వనాథశర్మ ఆధ్వర్యంలో పురోహితులు అమ్మవారి, పోతురాజు విగ్రహాలకు అభిషేకం, క్షీరాభిషేకం, మండపారాధన, హోమం , పూర్ణాహుతి కార్యక్రమంతో పాటు మంగళ హారతి కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం అన్నసమారాధన నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు సరియం వెంకటేశ్వరరావు, చోడెం నాగేంద్రబాబు, మడకం మంగరాజు, కొవ్వాసు కృష్ణ, కొవ్వాసు బాబూరావు, కట్టం శివాజీ, తదితరులు పాల్గొన్నారు.


ముత్యాలమ్మ అభిషేకానికి బిందెలతో నీరు తెస్తున్న మహిళలు

నాయక్ కులస్తుల పోరాటానికి అండగా ఉంటాం

కామవరపుకోట: నాయక్ కులస్తులకు ఎస్టీ సర్టిఫికెట్లు మంజూరు చేయాలని వారి పోరాటానికి వైఎస్సార్ సీపీ అండగా ఉంటుందని చింతలపూడి నియోజకవర్గ కన్వీనర్ కంభం విజయరాజు తెలిపారు. స్థానిక నాయుకులపేట గ్రామంలోని నాయక్ కులస్తులు గత మూడు రోజులుగా మండల తహసీల్దారు కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్ష చేస్తున్న విషయం విధితమే. ఈ సందర్భంగా వారికి ఆయన మద్దతు తెలియజేశారు. సత్వరమే వీరి సమస్యని పరిష్కరించాలని విద్యార్థులు, నిరుద్యోగులు ఈ సమస్య వలన ఇబ్బందులు పడుతూ వారి భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారుతుందని సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపాలని తహసీల్దార్ ఎలీషాను ఆయన కోరారు. అనంతరం మండల కన్వీనర్ సత్యనారాయణ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు మూలకాల శేషు మేనకోడలు పుష్పాలకరణ వేడుకలో పాల్గొన్నారు. కొత్తూరు గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ యువ నాయుకుడు టోకూరి విజయ్‌ని పరామర్శించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ తమ్మిశెట్టి గిరిజా, ఎంపీటీసీ బొల్లు వెంకట సత్యనారాయణ, వీరిశెట్టిగూడెం గ్రామ సర్పంచ్ దేవరపల్లి రామ్మోహన్ రావు, రాష్ట్ర బిసి సెల్ కార్యదర్శి గిరిజాల పార్థసారథి, ఏలూరు జిల్లా వైద్య విభాగం అధ్యక్షుడు కప్పగంతుల రామకృష్ణ, ఉప్పలపాటి మోహన్ రావు, కనుమూరి ప్రసాద్ రెడ్డి, కనికెళ్ల ఏసుపాదం, తమ్మిశెట్టి సుబ్రహ్మణ్యం, మేడంకి విజయరావు, షేక్ మీరా సాహిబ్, సిరిశెట్టి సిద్దిరాజు, కుచలపాటి మహేష్ తదితరులు పాల్గొన్నారు.


నాయకుల కులస్తులకు సంఘీభావం తెలియజేస్తున్న కంభం విజయరాజు, స్థానిక నేతలు

వాటర్ ట్యాంక్‌పై ఓజీ ఫ్లెక్సీ.. తొలగించాలని ఫిర్యాదు

ద్వారకాతిరుమల: మండలంలోని గుండుగొలనుకుంటలో ఓజీ సినిమా రిలీజ్ సందర్భంగా పవన్ కల్యాణ అభిమానులు కొందరు వాటర్ ట్యాంక్‌కు ఫ్లెక్సీని కట్టారు. అయితే ఇప్పటి వరకు వాటర్ ట్యాంక్‌లు, ప్రభుత్వ భవనాలకు సినీ, రాజకీయ ఫ్లెక్సీలు ఎవరూ కట్టలేదని, వెంటనే దీన్ని తొలగించాలని పంచాయితీ కార్యదర్శికి స్థానికులు ఫిర్యాదు చేశారు. తొలగించకుంటే ఇకపై అందరూ వాటర్ ట్యాంకుకు ఫ్లెక్సీలు కడతారని, దీని వలన వివాదాలు రాజుకునే ప్రమాదం ఉందని తెలిపారు. అయితే కార్యదర్శి ఈ విషయం తనకు తెలియదని, ఏదైనా ఉంటే ఎంపీడీవోతో మాట్లాడుకోమని అన్నారని ఫిర్యాదుదారులు పేర్కొన్నారు.